RNI: APTEL/2010/36742

న్యూస్ వార్
వార్తా పత్రిక

TELANGANA RISING GLOBAL SUMMIT

నల్లగొండ | epaper.news war.com | ఆదివారం 12, ఏప్రిల్ 2026 | సంపుటి :16 సంచిక :23 | ఎడిటర్: నటవా కృష్ణారావు | పేజీలు : 4 , వెల.2.00





## హైదరాబాద్‌లో మరో కొత్త సైబర్ మోసం.. ప్రజలకు హెచ్చరిక

హైదరాబాద్ నగరంలో సైబర్ నేరగాళ్లు కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్న ఘటనలు వెలుగులోకి వచ్చాయని హైదరాబాద్ కమిషనర్ వీసీ సజ్జనార్ తెలిపారు. వాటర్ బోర్డు బిల్లుల పేరుతో ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తూ, వారి వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను దోచుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని వెల్లడించారు. ఈ మోసాలు ముఖ్యంగా హైదరా బాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు పేరుతో జరుగుతున్నట్లు గుర్తించామని అన్నారు.



## 200కు పైగా సీట్లు గెల్చుచుకుంటాం.. సీఎం స్టాలిన్

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే సారథ్యంలోని సెక్యులర్ ప్రొగ్రెసివ్ అల యెన్స్ 200కు పైగా సీట్లు గెలుచుకు ం టుందని ఆ పార్టీ అధ్యక్షుడు, ముఖ్య మంత్రి ఎంకే స్టాలిన్ తెలిపారు. అన్నాడీఎంకే ఎలాంటి సిద్ధాంతాలు లేకుండా ఢిల్లీలోని బీజేపీకి మరబొమ్మలా మారిందని అన్నారు.



## పార్లమెంటు ప్రాంగణంలో రాహుల్‌తో ముచ్చటించిన మోదీ

మహాత్మా జ్యోతిబా ఫులే 200వ జయంతి సందర్భంగా పార్లమెంటు ప్రాంగణంలో శనివారంనాడు ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ప్రేరణా స్థల్ వద్ద నివాళులర్పించేందుకు వచ్చిన ప్రధానమంత్రి మోదీ, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కొద్దిసేపు సంభాషించుకున్నారు.తొలుత ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రధాని అక్కడే ఉన్న ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభలో బీజేపీ నేత జేపీనడ్డా, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ తదితరులను పలకరిస్తూ ముందుకు వెళ్లారు. మళ్లీ వెనక్కి వచ్చి రాహుల్‌గాంధీతో ప్రత్యేకంగా మాట్లాడారు. పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రధాన పార్టీల నేతలు ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకుంటున్న తరుణంలో ప్రధాని, ప్రతిపక్ష నేత పరస్పరం సంభాషించుకోవడం అందర్నీ ఆకట్టుకుంది.

వార్త 2లో

# బెంగాల్‌లో డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే శాంతి భద్రతలు



చొరబాటుదారులందరినీ తరిమేస్తాం.

బీజేపీ అధికారంలోకి వస్తే మహిళలకు భద్రత

రాజకీయ హింసలో పాల్గొన్న వారిపై చర్యలు

ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకాన్ని అమలు చేస్తాం'

ప్రధాని నరేంద్ర మోదీ

పశ్చిమ బెంగాల్‌లో భారతీయ జనతా పార్టీకి పెరుగుతున్న ప్రజా మద్దతును చూసి తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) భయాం దోళనలో ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. శనివారం రాష్ట్రంలో జరిగిన ఒక బహిరంగ సభలో పాల్గొన్న మోదీ, ప్రస్తుత అధికార పార్టీ తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. రాష్ట్రంలో బీజేపీకి లభిస్తున్న ఆదరణను చూసి మమతా బెనర్జీ నేతృత్వంలోని ప్రభుత్వం భయాందో ళనలకు గురవుతోందని ప్రధాని పేర్కొన్నారు. ఓటమి భయం తోనే టీఎంసీ నేతలు అరాచకాలకు పాల్పడు తున్నారని ఆయన విమర్శించారు.

వార్త 2లో



## నల్లగొండలో అంతరాష్ట్ర డీజిల్ దొంగల ముఠా అరెస్ట్

హైవేలపై ఆగి ఉన్న వాహనాలే లక్ష్యంగా అర్ధరాత్రి డీజిల్ దొంగతనాలకు పాల్పడుతున్న ఒక అంతరాష్ట్ర ముఠాను నల్లగొండ పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లా అదనపు ఎస్పీ జి. రమేష్ శనివారం మీడియా సమావేశంలో ఈ ముఠాకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. చాలా కాలంగా తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన రహదారుల పక్కన నిలిపి ఉంచిన లారీలు, ఇతర భారీ వాహనాల ట్యాంకుల నుండి డీజిల్ దొంగలిస్తున్నట్లు పోలీసులకు ఫిర్యాదులు అందుతున్నాయి.ఈ క్రమంలో నిఘా పెంచిన పోలీసులు ఆరుగురు సభ్యుల ముఠాను అదుపులోకి తీసుకున్నారు.

## ఆ పనుల్లో నేనెక్కడా అవినీతి చేయలేదు: సీతక్క



మేడారం సమ్మక్క- సారక్క అమ్మవార్ల గద్దెల పున: నిర్మాణ పనుల్లో ఎక్కడ అవినీతి జరగలేదని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గద్దెల పున: నిర్మాణ పనుల్లో అవినీతి జరిగిందని అంటున్నారని.. ఆధారాలు ఉంటే చూపించాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. అవసరమైతే సీబీఐ విచారణ జరపాలని సూచిం చారు. ఈరోజు(శనివారం) ములుగులో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పర్యటించారు. మహేశ్ గౌడ్‌కు గట్టమ్మ దేవాలయం వద్ద మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.

## హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటుపై పీకో టెక్నాలజీ ఆసక్తి: మంత్రి శ్రీధర్ బాబు

న్యూయార్క్ కేంద్రంగా పనిచేస్తున్న పీకో టెక్నాలజీ ఇండియా హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపిస్తోందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో పీకో టెక్నాలజీ విస్తరణకు ప్రణాళికలు రచిస్తున్నామని పేర్కొన్నారు. ఈరోజు(శనివారం) తెలంగాణ సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబుతో పీకో టెక్నాలజీ ప్రతినిధులు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. 5 నుంచి 20 సంవత్సరాల అవసరాలకు సరిపడే మౌలిక సదుపాయాల కోసం ప్రణాళికలు చేస్తున్నామని అన్నారు.



## ఉన్నసిటీనే పట్టించుకునే తెలివి రేవంత్‌కు లేదు: కెటిఆర్

అధికారం ఎవరికీ శాశ్వతం కాదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి అహంకారానికి ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. మంత్రి పొంగు లేటి శ్రీనావాస్ రెడ్డి పై కెటిఆర్ ఫైరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఫోర్త్ సిటీ ఒక డ్రామా..తన కుటుంబ సభ్యులకు భూములు కట్టబెట్టేందుకు కుట్రని, నిషేధిత భూముల జాబితాల్లో బ్లాక్ మెయిల్ రాజకీయాలు అని కెటిఆర్ విమర్శించారు.



## తన ఆత్మను చంపుకొని కెసిఆర్‌ను కౌగిలించుకున్నాడు..

జీవన్‌రెడ్డి తన ఆత్మను చంపుకొని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కౌగిలించుకున్నాడని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్ అన్నారు. కాంగ్రెస్ ను వదలి ఆ పార్టీ చేరారు.



# బెంగాల్‌లో డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే శాంతి భద్రతలు

## హైదరాబాద్‌లో మరో కొత్త సైబర్ మోసం.. ప్రజలకు హెచ్చరిక

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

హైదరాబాద్ నగరంలో సైబర్ నేరగాళ్లు కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్న ఘటనలు వెలుగులోకి వచ్చాయని హైదరాబాద్ కమిషనర్ వీసీ సజ్జనార్ తెలిపారు. వాటర్ బోర్డు బిల్లుల పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ, వారి వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను దోచుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని వెల్లడించారు. ఈ మోసాలు ముఖ్యంగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు పేరుతో జరుగుతున్నట్లు గుర్తించామని అన్నారు. ఈ మేరకు సీపీ సజ్జనార్ సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా ఓ ట్వీట్ పెట్టారు.

### సైబర్ కేటుగాళ్ల వలలో చిక్కుకోవద్దు..

మీ నీటి కనెక్షన్ కట్ చేస్తామంటూ వచ్చే ఫోన్ కాల్స్ లేదా మెసేజ్‌లతో భయపడవద్దని అన్నారు. సైబర్ కేటుగాళ్లు పన్నే వలలో చిక్కుకోవద్దని చెప్పారు. వాటర్ బోర్డు పేరుతో జరుగుతున్న ఈ కొత్త సైబర్ మోసాలు ప్రజలను లక్ష్యంగా చేసుకుంటారని తెలిపారు. ప్రజల భయాన్ని ఉపయోగించి వ్యక్తిగత సమాచారం, డబ్బును దోచుకునే ఈ తరహా స్కామ్‌లపై అప్రమత్తంగా ఉండటం అత్యంత అవసరమని చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా తమ కష్టార్జితాన్ని రక్షించుకోవచ్చని పోలీసులు పేర్కొన్నారు.

### మోసగాళ్ల కొత్త పద్ధతి..

సైబర్ నేరగాళ్లు ముందుగా వినియోగదారులకు ఫోన్ చేసి, 'మీ వాటర్ బిల్లు బకాయి ఉందని, వెంటనే చెల్లించకపోతే కనెక్షన్ కట్ చేస్తాం' అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని పోలీసులు తెలిపారు. ఈ విధంగా ప్రజల్లో భయాన్ని సృష్టించి, ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. ఆ తర్వాత 'ఎవీబొూదీ బొూజు= దీ×ూా ఖూణాూజు.ఖజూఎ' అనే పేరుతో ఒక అనుమానాస్పద లింక్‌ను పంపి, దాన్ని డౌన్‌లోడ్ చేసి ఇన్‌స్టాల్ చేయాలని సూచిస్తున్నారని చెప్పారు. ఇది అసలు అధికారిక యాప్ కాకుండా మాల్వేర్‌తో కూడిన ఫేక్-ూూఖ ఫైల్ అని పోలీసులు హెచ్చరించారు.

చొరబాటుదారులందరినీ తరిమేస్తాం.

బీజేపీ అధికారంలోకి వస్తే మహిళలకు భద్రత

రాజకీయ హింసలో పాల్గొన్న వారిపై చర్యలు

ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకాన్ని అమలు చేస్తాం'

ప్రధాని నరేంద్ర మోదీ

ఇంటర్నెట్ డెస్క్: న్యూస్‌వార్ ప్రతినిధి




పశ్చిమ బెంగాల్‌లో భారతీయ జనతా పార్టీకి పెరుగుతున్న ప్రజా మద్దతును చూసి తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) భయాందోళనలో ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. శనివారం రాష్ట్రంలో జరిగిన ఒక బహిరంగ సభలో పాల్గొన్న మోదీ, ప్రస్తుత అధికార పార్టీ తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో బీజేపీకి లభిస్తున్న ఆదరణను చూసి మమతా బెనర్జీ నేతృత్వంలోని ప్రభుత్వం భయాందోళనలకు గురవుతోందని ప్రధాని పేర్కొన్నారు. ఓటమి భయంతోనే టీఎంసీ నేతలు అరాచకాలకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే మహిళలకు భద్రత కల్పిస్తామని, రాజకీయ హింసలో పాల్గొన్న వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. పూర్వ బర్ధమాన్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ.. 'పశ్చిమ బెంగాల్ నుంచి చొరబాటుదారుల ందరినీ తరిమేస్తాం. అలాంటి వారికి మద్దతునిచ్చి, వారు ఇక్కడ స్థిరపడటానికి సహాయపడిన వారిపై కూడా చర్యలు తీసుకుంటాం. అమాయక ప్రజలపై, రాజకీయ ప్రత్యర్థులపై దాడులకు పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెడ తాం. అవినీతి, శాంతిభద్రతలపై శ్వేతపత్రాన్ని విడుదల చేస్తాం. ప్రతి టీఎంసీ గూండా, సిండికేట్, అవినీతిపరుడైన ఎమ్మెల్యే లేదా మంత్రిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం. రాజకీయ హింసపై విచారణ జరిపేందుకు, విశ్రాంత సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో ఒక విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేస్తాం. ఇప్పుడు అమలు అవుతున్న పథకాలను బీజేపీ అడ్డుకోదు. మేం అధికారంలోకి వస్తే తొలి కేబినెట్ సమావేశంలోనే పశ్చిమ బెంగాల్‌లో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకాన్ని అమలు చేస్తాం' అని అన్నారు. కాగా, పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీలలో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

## 200కు పైగా సీట్లు గెలుచుకుంటాం.. సీఎం స్టాలిన్

చెన్నై: న్యూస్‌వార్ ప్రతినిధి

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే సారథ్యంలోని సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయెన్స్ (ూూా) 200కు పైగా సీట్లు గెలుచుకుంటుందని ఆ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ (వీఖ ఖ్శ్రీఱఅ) తెలిపారు. అన్నాడీఎంకే ఎలాంటి సిద్ధాంతాలు లేకుండా ఢిల్లీలోని బీజేపీకి మరబొమ్మలా మారిందని అన్నారు. తమ ఐదేళ్ల ద్రవిడియన్ తరహా పాలనలో లెక్కలేనన్ని సంక్షేమ పథకాలు అమలు చేశామని, కలైంజ్ఞర్ మహిళా సాధికారతా పథకం కింద నెలకు రూ.1000 ఆర్థిక సాయం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పాఠశాల పిల్లలకు బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్, రెండు లక్షల మంది రైతులకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామని చెప్పారు. 'ప్రజలకు మా పార్టీ పట్ల అపారమైన ప్రేమ, నమ్మకం ఉన్నాయి. సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయెన్స్ 200కు పైగా సీట్లలో గెలిచి ద్రవిడియన్ మోడల్ 2.0 ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది' అని స్టాలిన్ తెలిపారు. కాంగ్రెస్‌తో సీట్ల పంపకాల వ్యవహారంలో ఈసారి సంక్లిష్టంగా మారడంపై అడిగినప్పుడు, సీట్ల కేటాయింపు విషయంలో అలాంటివి మామూలేనని, అయితే చర్చలు సుహృద్భావ వాతావరణంలో ముగిసాయని చెప్పారు. కూటమిలోని నేతలు, కార్యకర్తలు సమష్టిగా అభ్యర్థుల విజయానికి కృషి చేస్తున్నారని చెప్పారు. 2019 నుంచి తమ కూటమి మరింత బలపడిందని, మరిన్ని పార్టీలు వచ్చి చేరాయని చెప్పారు. తమిళనాడులోనే కాకుండా పుదుచ్చేరిలోనూ తమ కూటమి గెలుపు సాధిస్తుందని చెప్పారు. ఏప్రిల్ 9న పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది.

### పవర్ సెంటర్ వ్యాఖ్యలపై..

ముఖ్యమంత్రి కుటుంబం పవర్ సెంటర్‌లా వ్యవహరిస్తోందంటూ అన్నాడీఎంకే చీఫ్ ఎడప్పాడి పళనిస్వామి ఆరోపణలను స్టాలిన్ కొట్టివేశారు. పళనిస్వామి కట్టుకథలపై తాను స్పందించాల్సిన పనిలేదని అన్నారు. రాష్ట్రంలో మహిళలపై నేరాలపై పళనిస్వామి చేస్తున్న ఆరోపణలను ప్రస్తావిస్తూ, పొల్లాచ్చి లైంగిక దాడుల ఘటన పళనిస్వామి సారథ్యంలోని అన్నాడీఎంకే అవకతవకల పాలనకు ఒక నిదర్శనమని, అప్పటి మహిళా ఐపీఎస్‌పై కూడా లైంగిక వేధింపులు జరిగాయని చెప్పారు. మహిళల భద్రతపై కానీ, శాంతిభద్రతలపై కానీ పళనిస్వామికి మాట్లాడే అర్హత ఎక్కడిదని ప్రశ్నించారు. తమిళనాడును గుట్కా గిడ్డంగిగా ఆయన మార్చారని, తాము అధికారంలోకి వచ్చాక కఠిన చర్యలు తీసుకుని గుట్కా సహా మాదకద్రవ్యాలను తుడిచిపెట్టామని, కఠిన చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఉద్యోగాలు చేసే మహిళల భద్రతకు హాస్టళ్లు ఏర్పాటు చేశామని, మహిళలపై నేరాలకు కఠిన చర్యలు అమలయ్యేలా సంబంధిత చట్టాలలో మార్పులు చేశామని స్టాలిన్ చెప్పారు. తమిళనాడులో వర్కింగ్ ఉమెన్స్ ఎక్కువనీ, వారి భద్రతకు తాము భరోసాగా ఉన్నామని తెలిపారు. మహిళల భద్రత విషయంలో దేశంలోనే తమిళనాడు నెంబర్ వన్ స్థానంలో ఉందని చెప్పారు.

## పార్లమెంటు ప్రాంగణంలో రాహుల్‌తో ముచ్చటించిన మోదీ

న్యూఢిల్లీ: న్యూస్‌వార్ ప్రతినిధి

మహాత్మా జ్యోతిబా ఫులే 200వ జయంతి సందర్భంగా పార్లమెంటు ప్రాంగణంలో శనివారంనాడు ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ప్రేరణా స్థల్ వద్ద నివాళులర్పించేందుకు వచ్చిన ప్రధానమంత్రి మోదీ, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కొద్దిసేపు సంభాషించుకున్నారు. తొలుత ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రధాని అక్కడే ఉన్న ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభలో బీజేపీ నేత జేపీనడ్డా, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ తదితరులను పలకరిస్తూ ముందుకు వెళ్లారు. మళ్లీ వెనక్కి వచ్చి రాహుల్‌గాంధీతో ప్రత్యేకంగా మాట్లాడారు. పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రధాన పార్టీల నేతలు ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకుంటున్న తరుణంలో ప్రధాని, ప్రతిపక్ష నేత పరస్పరం సంభాషించుకోవడం అందర్నీ ఆకట్టుకుంది. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. ఇటీవల కాలంలో పలు పబ్లిక్ స్పీచ్‌లు, రాజకీయ ర్యాలీల్లో మోదీ, రాహుల్ మధ్య విమర్శలు చోటుచేసుకున్నాయి. మోదీ రాజీపడే నేత అని, మన విదేశాంగ విధానం మోదీ పర్సనల్ పాలసీగా మారిందని, ఆయన ఏమి చేయాలో ఏమి చేయకూడదో ట్రంప్ నిర్దేశిస్తుంటారని రాహుల్ విమర్శలు గుప్పించారు. రాహుల్ విమర్శలను మోదీ తిప్పికొట్టుతూ, ఆయనొక స్వయం ప్రకటిత రాజకుమారుడని చురకలు వేశారు.



## ఆ పనుల్లో నేనెక్కడా అవినీతి చేయలేదు: సీతక్క

ములుగు, న్యూస్‌వార్ ప్రతినిధి

మేడారం సమ్మక్క- సారక్క అమ్మవార్ల గద్దెల పున: నిర్మాణ పనుల్లో ఎక్కడ అవినీతి జరగలేదని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. గద్దెల పున: నిర్మాణ పనుల్లో అవినీతి జరిగిందని అంటున్నారని.. ఆధారాలు ఉంటే చూపించాలని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. అవసరమైతే సీబీఐ విచారణ జరపాలని సూచించారు. ఈరోజు(శనివారం) ములుగులో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పర్యటించారు. మహేశ్ గౌడ్‌కు గట్టమ్మ దేవాలయం వద్ద మంత్రి సీతక్క, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. గట్టమ్మ దేవాలయంలో మహేశ్ కుమార్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గట్టమ్మ దేవాలయం నుంచి భారీ బైక్ ర్యాలీగా ములుగు పట్టణ కేంద్రానికి నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు.

### నాపై తప్పుడు ప్రచారం చేశారు..

ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడాన్ని బీఆర్ఎస్ నేతలు తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. ఎన్నికల్లో తనను ఓడించేందుకు రూ.వందల కోట్లు ఖర్చుచేశారని, తనపై తప్పుడు ప్రచారం చేశారని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తనను ప్రలోభాలకు గురిచేశారని.. అయినా తాను వారికి లొంగలేదని చెప్పారు. అంగన్‌వాడీ టీచర్లకు ఇచ్చే ఫోన్లలో అవినీతి జరిగిందని... అవినీతి సీతక్క అంటున్నారని.. జాగ్రత్తగా మాట్లాడాలని హెచ్చరించారు. తానెక్కడా అవినీతి చేయలేదని స్పష్టం చేశారు. రూ.11,650లకు ఫోన్లు కొంటే.. రూ.14000వేలని ప్రచారం చేస్తున్నారని మంత్రి సీతక్క ఆగ్రహించారు.

## నల్లగొండలో అంతరాష్ట్ర డీజిల్ దొంగల ముఠా అరెస్ట్

నల్లగొండ,

హైవేలపై ఆగి ఉన్న వాహనాలే లక్ష్యంగా అర్ధరాత్రి డీజిల్ దొంగతనాలకు పాల్పడుతున్న ఒక అంతరాష్ట్ర ముఠాను నల్లగొండ పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లా అదనపు ఎస్పీ జి. రమేష్ శనివారం మీడియా సమావేశంలో ఈ ముఠాకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. చాలా కాలంగా తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన రహదారుల పక్కన నిలిపి ఉంచిన లారీలు, ఇతర భారీ వాహనాల ట్యాంకుల నుండి డీజిల్ దొంగలిస్తున్నట్లు పోలీసులకు ఫిర్యాదులు అందుతున్నాయి. ఈ క్రమంలో నిఘా పెంచిన పోలీసులు ఆరుగురు సభ్యుల ముఠాను అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ఒకరు మైనర్ కావడం గమనార్హం. అదుపులోకి తీసుకున్న నిందితుల వద్ద నుంచి సుమారు రూ. 40 లక్షల విలువైన ఆస్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 1000 లీటర్ల డీజిల్, రెండు డీసీఎం (ఐజవీ) వాహనాలు, 6 మొబైల్ ఫోన్లు, దొంగతనానికి వాడే ఇతర పనిముట్లు ఉన్నాయి. ఈ ముఠా సభ్యులపై గతంలోనే తెలుగు రాష్ట్రాల్లో 20కి పైగా కేసులు నమోదై ఉన్నట్లు అదనపు ఎస్పీ తెలిపారు. ఈ ముఠా అర్ధరాత్రి సమయాల్లో హైవేల వెంట ఆగి ఉన్న వాహనాలను గమనించి, డ్రైవర్లు నిద్రపోతున్న తరుణంలో అత్యంత వేగంగా డీజిల్ ట్యాంకుల సీల్ తొలగించి డీజిల్‌ను తమ వాహనాల్లోకి తరలించేవారు. హైవేలపై వాహనాలు నిలిపే డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు.

## హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటుపై పీకో టెక్నాలజీ ఆసక్తి: మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, ( న్యూస్‌వార్ ప్రతినిధి

న్యూయార్క్ కేంద్రంగా పనిచేస్తున్న పీకో టెక్నాలజీ ఇండియా హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపిస్తోందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో పీకో టెక్నాలజీ విస్తరణకు ప్రణాళికలు రచిస్తున్నామని పేర్కొన్నారు. ఈరోజు(శనివారం) తెలంగాణ సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబుతో పీకో టెక్నాలజీ ప్రతినిధులు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. 5 నుంచి 20 సంవత్సరాల అవసరాలకు సరిపడే మౌలిక సదుపాయాల కోసం ప్రణాళికలు చేస్తున్నామని అన్నారు. హైదరాబాద్ జీసీసీల ల గమ్యస్థానమని పేర్కొన్నారు. గ్లోబల్ ఫైనాన్స్ కంపెనీలు హైదరాబాద్‌కు వచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నాయని తెలిపారు. బెంగళూరు, ముంబైతో పోలిస్తే తక్కువ ట్రాఫిక్, కాలుష్యం హైదరాబాద్‌కు అడ్వాంటేజ్ అని తెలిపారు. ఆఫీస్ ఆక్యుపెన్సీ హైదరాబాద్‌లో 73శాతం, ముంబైలో కేవలం 52శాతం మాత్రమేనని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

## ఉన్నసిటీనే పట్టించుకునే తెలివి రేవంత్ కు లేదు: కెటిఆర్

హైదరాబాద్: న్యూస్‌వార్ ప్రతినిధి

అధికారం ఎవరికీ శాశ్వతం కాదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి అహంకారానికి ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. మంత్రి పొంగు లేటి శ్రీనావాస్ రెడ్డి పై కెటిఆర్ ఫైరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఫోర్త్ సిటీ ఒక డ్రామా..తన కుటుంబ సభ్యులకు భూములు కట్టబెట్టేందుకు కుట్రని, నిషేధిత భూముల జాబితాల్లో బ్లాక్ మెయిల్ రాజకీయాలు అని కెటిఆర్ విమర్శించారు. ప్రజలను మోసం చేస్తున్న రేవంత్ చరిత్ర హీనుడిగా మిగిలిపోతారని, కోహెడలో 178 ఎకరాల భూమి అమ్ముకునేందుకు ప్రయత్నమని మండిపడ్డారు. ఉన్నసిటీనే పట్టించుకునే తెలివి రేవంత్ కు లేదని, ఫ్యూచర్ లేని నాయకుడు మళ్లీ ఫ్యూచర్ కడతా అంటే ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఇబ్రహీంపట్నం స్థానిక ఎమ్మెల్యే అవినీతి, అరాచకాలు పెరిగిపోయాయని, అధికారులు కాంగ్రెస్ ప్రలోభాలకు లొంగి అక్రమాలకు పాల్పడితే వదిలి పెట్టేది లేదని హెచ్చరించారు. అధికారులు ఇప్పటికైనా ప్రజల కోసం పనిచేయాలని కెటిఆర్ కోరారు.

## తన ఆత్మను చంపుకొని కెసిఆర్‌ను కౌగిలించుకున్నాడు..


హైదరాబాద్: న్యూస్‌వార్ ప్రతినిధి

జీవన్‌రెడ్డి తన ఆత్మను చంపుకొని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కౌగిలించుకున్నాడని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్ అన్నారు. కాంగ్రెస్ ను వదలి ఆ పార్టీ సీనియర్ లీడర్ జీవన్ రెడ్డి బిఆర్ఎస్ లో చేరారు. అనంతరం ఆయన కెసిఆర్ ను కలుసుకున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు.. జీవన్ రెడ్డిపై విమర్శలు చేస్తున్నారు. శనివారం జీవన్ రెడ్డి పార్టీ మార్పుపై ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. 40 ఏళ్లు అండగా ఉన్న పార్టీని వదిలి కెసిఆర్ విషకౌగిలిలోకి జీవన్‌రెడ్డి వెళ్లారన్నారు జీవన్‌రెడ్డి.. తన ఆత్మాభిమానాన్ని వదులుకున్నాడని, కెసిఆర్ విష కౌగిలిలో చిక్కుకుని బలై ఇప్పుడు కనిపించకుండా పోయిన సీనియర్ నాయకులను జీవన్ రెడ్డి గుర్తు పెట్టుకోవాలని ఆది శ్రీనివాస్ సూచించారు. కెసిఆర్ రాక్షస, అవినీతి పాలనపైన 10 ఏళ్ల పాటు అలుపెరగని పోరాటం చేశానని చెప్పుకున్న జీవన్ రెడ్డిని దేవుడు ఎలా కలిసి పనిచేయమని పంపిస్తాడు? అని ప్రశ్నించారు. అవినీతి పరులు, నియంతలతో కలిసి పనిచేయమని ఏ దేవుడైనా చెపుతాడా? అంటూ సెటైర్ వేశారు. రేవంత్ రెడ్డి పోవాలని, కెసిఆర్ రావాలని ఈ రాష్ట్రంలో ఏ సామాన్యుడైనా అన్నాడా?.. కెసిఆర్ అనే చీడ పురుగును తెలంగాణ ప్రజలు వదిలించుకున్నారన్నారు. కెసిఆర్ రావాలని తెలంగాణ ప్రజలెవరూ కోరుకోవడం లేదని ఆయన చెప్పారు.

## జీవన్ రెడ్డి కాంగ్రెస్ వీడడం ఎంతవరకు సమంజసం? : మల్లు రవి

ఢిల్లీ: న్యూస్‌వార్ ప్రతినిధి

రాజ్యసభ అవకాశం దొరకలేదని మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ ను వీడారని కాంగ్రెస్ ఎంపి మల్లు రవి తెలిపారు. బిఆర్ఎస్ వలలో జీవన్ రెడ్డి చిక్కుకున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ..బిఆర్ఎస్ లోకి వెళ్లిన పొన్నాల లక్ష్మయ్య ఇప్పుడెక్కడున్నారో కూడా తెలీదని, జీవన్ రెడ్డికి అలాంటి పరిస్థితి రావొద్దని కోరుకుంటున్నానని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీలో నాలుగు దశాబ్దాల పాటు ప్రముఖ పాత్ర పోషించి, 14 సార్లు పార్టీ సభ్యత్వంపై జీవన్ రెడ్డి పోటీ చేశారని, జీవన్ రెడ్డిని ఇలా చూడడం బాధాకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ సిఎం కెసిఆర్ ఎంపిగా పోటీ చేస్తే వారిపైనే జీవన్ రెడ్డి పోటీ చేసి స్వల్ప మెజారిటీతో ఓడిపోయారని, దొరల గడీలకు వ్యతిరేకంగా జీవన్ రెడ్డి తండ్రి, జీవన్ రెడ్డి పోరాటం చేశారని మల్లు రవి పేర్కొన్నారు. . కరీంనగర్ ప్రజలకు, రైతులకు జీవన్ రెడ్డి ఏం చెప్పాలని అనుకుంటున్నారో తెలియట్లేదని, పెత్తందారు, దొరల వ్యవస్థకు జీవన్ రెడ్డి అనుకూలంగా మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు. ప్రత్యేక గుర్తింపు, పదవులు ఇస్తామని బిఆర్ఎస్ నేతలు చెప్పేది ఇప్పుడు సంతోషంగా ఉండొచ్చని, జీవితం అంత పెంచుకున్న వ్యక్తిత్వాన్ని జీవన్ రెడ్డి దెబ్బతీసుకోకూడదని హితవు పలికారు. జీవన్ రెడ్డి కాంగ్రెస్ వీడడం ఎంతవరకు సమంజసం?.. కెసిఆర్ దగ్గరికి వెళ్లి ఆయన ఏం సంకేతం ఇస్తున్నారని ప్రశ్నించారు. బిఆర్ఎస్ లో చేరిన రోజే పండగ.. తర్వాత అంతా దండగేనని విమర్శించారు. కెసిఆర్ పాలన దేనికోసం రావాలో జీవన్ రెడ్డి చెప్పాలని మల్లు రవి ప్రశ్నించారు.



న్యూస్ వార్ వార్తా పత్రిక

సంపాదకీయం...

# ఆ రెండు రాష్ట్రాలు హ్యాట్రిక్ సాధిస్తాయా?

**కేరళ, అసోం రాష్ట్రాల్లోను, పుదుచ్చేరి కేంద్ర పాలిత ప్రాంతం లోనూ గురువారం (ఏప్రిల్ 9) ఎన్నికలు జరగనున్నాయి. ఈసారి పుదుచ్చేరి ఎన్నికల గురించి ప్రత్యేకంగా చర్చించవలసిందేమీ లేదు. కేరళ, అసోంల్లో ఈసారి ప్రభుత్వ వ్యతిరేకత బలమైన అంశంగా పనిచేయదని తెలుస్తోంది. కేరళలో సిపిఎం నేతృత్వం లోని లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డిఎఫ్) ప్రస్తుతం ప్రజల్లో వ్యక్తమవుతున్న ప్రభుత్వ వ్యతిరేకతతోను, కాంగ్రెస్ నేతృత్వం లోని యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (యుడిఎఫ్)తోనూ గట్టిగా పోరాడుతోంది. ఈ రెండు ఫ్రంట్‌లకు చెందిన సభ్యులంతా జాతీయ స్థాయిలో సంయుక్త వ్యతిరేక వేదికలో భాగస్వాములే అయినప్పటికీ, కేరళ రాష్ట్రంలో మాత్రం ఒకరితో ఒకరు నువ్వానేనా అనే రీతిలో ఢీకొంటున్నారు. బిజెపి విషయానికి వస్తే రాష్ట్ర రాజకీయాల్లో ప్రధాన పార్టీగా ఆ పార్టీ ఇంకా నిరూపించుకోవలసి ఉంది. ముఖ్యమంత్రి పినరయి విజయన్ నేతృత్వంలోని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం వరుసగా మూడోసారి విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2021లో కేరళ రాజకీయ చరిత్రను తిరగరాస్తూ దశాబ్దాల కాలంగా కొనసాగుతున్న ఎల్‌డిఎఫ్ కేరళలో ప్రతి ఐదేళ్లకు ప్రభుత్వాన్ని మార్చే సంప్రదాయాన్ని బద్దలు కొట్టి రెండోసారి అధికారం లోకి వచ్చింది. మూడోసారి కూడా విజయం సాధించి చారిత్రాత్మక రికార్డు సృష్టించాలన్న పట్టుదలతో ఉంది.**

గత పదేళ్లలో లైఫ్ మిషన్, సామాజిక భద్రత పెన్షన్లు, అత్యంత పేదరిక నిర్మూలన, విద్య, వైద్య రంగాల్లో మార్పు, కూలీలకు కనీస వేతనం వంటి పథకాలు అమలు చేశామని, అవే తమను గెలిపిస్తాయని ఎల్‌డిఎఫ్ విస్తృతంగా ప్రచారం చేసింది. లైఫ్ మిషన్ పథకం కింద ఐదు లక్షల ఇళ్లను పేదల కోసం నిర్మించి పంపిణీ చేసింది. పేదరిక నిర్మూలన పథకం కింద దాదాపు 64,000 కుటుంబాలకు విముక్తి కలిగించింది. వ్యక్తిగత విమర్శల కంటే 'ప్రదర్శన ఆధారిత రాజకీయాల' పై ఎల్‌డిఎఫ్ దృష్టి సారించింది. అయితే రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు, పెన్షన్ల పంపిణీలో జాప్యం వంటివి విపక్షాల విమర్శలకు దారితీశాయి. ఇదిలా ఉండగా సిపిఎం పార్టీకి ఈసారి అనుకోని ప్రతిఘటనలు ఎదురయ్యాయి. అనుభవజ్ఞులైన, కీలకమైన సీనియర్ నేతలు ఐదుగురు పార్టీని విడిచిపెట్టి కాంగ్రెస్ మద్దతు గల యుడిఎఫ్ ఇండిపెండెంట్లుగా తిరుగుబాటు అభ్యర్థులుగా రంగం లోకి దిగారు. వీరిలో కొంతమంది 1967 నుంచి సిపిఎంకు కంచుకోట వంటి పయన్నూర్ వంటి స్థానాల్లో పోటీ చేస్తున్నారు. కేరళలో ఈ మూడు కూటములు బయటకు తీవ్రంగా పోరాడుతున్నట్టు కనిపిస్తున్నా లోపల మాత్రం పరస్పర ప్రయోజనాల కోసం ఒప్పందాలు చేసుకుంటున్నాయన్న ఆరోపణలు ఓటర్లలో ఉత్కంఠ రేపుతున్నాయి. ఇక కాంగ్రెస్ నేతృత్వం లోని యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (యుడిఎఫ్) విషయం పరిశీలిస్తే 2025 నాటి లోక్‌సభ, స్థానిక సంస్థల ఎన్నికల్లో సాధించిన విజయోత్సాహంతో ఈ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి తీరాలన్న ఆకాంక్షతో ఉంది. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో నాలుగు కార్పొరేషన్లను చేజిక్కించుకుంది. మలప్పురం వంటి బలమైన స్థానాల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం కంటే ముస్లిం లీగ్ మెరుగైన ఫలితాలు సాధించడం గమనార్హం. 2021 అసెంబ్లీ ఎన్నికల పరాజయం తరువాత యుడిఎఫ్ కొత్త వారికి, యువకులకు అభ్యర్థులుగా అవకాశం కల్పించింది. తెలంగాణలో విజయవంతమైన హామీల నమూనాను కేరళలో అమలు చేయించాలని కాంగ్రెస్ యోచిస్తోంది. విద్యార్థులు, మహిళలు, యువతను ఆకర్షించేలా ఆరు గ్యారంటీలను ప్రకటించింది. చిన్న వ్యాపారుల కోసం రూ. 5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు, రబ్బరు రైతులకు ప్రత్యేక మద్దతు ధర కిలోకు రూ. 250 వంతున కల్పన వంటి హామీలు ఇందులో ఉన్నాయి. అసోం అసెంబ్లీ ఎన్నికల గురించి పరిశీలిస్తే ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ రెండోసారి తానే ముఖ్యమంత్రిగా రావాలని, ఎన్‌డిఎ ప్రభుత్వం మూడోసారి విజయం సాధించాలన్న ఆశతో ఉన్నారు. శర్మ హిందుత్వ వాదాన్ని బలపరుస్తూ ముస్లిం వ్యతిరేక వాదన తీవ్ర రూపంగా మారుస్తున్నారు. అంతేకాదు ద్వేష ప్రసంగాలు చేయడంలో ఆయన ఆరితేరారు. 2018 నాటి తన ఎన్నికల అఫిడవిట్‌లో ఆయనపై 40 కేసులు నమోదై ఉన్నాయని తేలింది. వీటిలో చాలా కేసులు ద్వేషపూరిత ప్రసంగాలకు సంబంధించినవే. ఇక్కడ ముస్లిం చొరబాటుదారుల ఏరివేత. అభివృద్ధి ప్రాజెక్టులు, హిందుత్వ అతివాదం ఇవే ప్రధాన లక్ష్యాలుగా బిజెపి పనిచేస్తోంది. గోహింస, లవ్ జీహాద్, మతమార్పిడి వంటివి ప్రధాన సమస్యలుగా పేర్కొంటోంది. అవినీతికి ఊతంగా దళారీ దండు సంక్షేమ పథకాలకు సంబంధించి అరుణోదయ పథకం కింద 40 లక్షల మందికి నేరుగా నెలకు రూ. 1250 వంతున ఆర్థికసాయం వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నారు. రాష్ట్రం నుంచి చొరబాటుదార్లను తరిమికొట్టడం, అక్రమ ఆక్రమణలను నివారించడం తప్పనిసరి అంటున్నారు. ఇక కాంగ్రెస్ నేత గౌరవ్ గొగోయ్‌కు పాకిస్థాన్‌తో సంబంధాలు ఉన్నాయని సిఎం తీవ్ర ఆరోపణలు చేయగా, దీనికి ప్రతిగా గొగోయ్ సిఎం శర్మ భార్యకు యుఎఇ, ఈజిప్టు, బర్బూర్ తదితర మూడు దేశాల పాస్ పోర్టులున్నాయని, ఓడిపోతే విదేశాలకు పారిపోడానికి సిద్ధంగా ఉన్నారని ఆరోపణలు సంచలనం కలిగిస్తున్నాయి. ఇక పుదుచ్చేరిలో ఆల్ ఇండియా ఎన్‌ఆర్ కాంగ్రెస్ నేత ఎన్ రంగస్వామి నాయకత్వంలో ఎన్‌డిఎ ప్రభుత్వం 2021 నుంచి అధికారంలో ఉంది. ఇక్కడ ఉన్న నియోజకవర్గాలు కేవలం 30 మాత్రమే ఉన్నప్పటికీ పార్టీల రాజకీయాల కన్నా అభ్యర్థుల వ్యక్తిగత ప్రతిష్ట, ప్రజలతో మమేకం కావడం, సామాజిక సంబంధాలు తదితర అంశాలే విజయానికి కారణాలవుతాయి.




# సూరేపల్లిలో ప్రభుత్వ స్టాళ్ల పరిశీలన

## రాజముద్రతో కూడా పట్టా పాస్ పుస్తకాలు పంపిణీ

**బాపట్ల,**

బాపట్లలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటించారు. గురువారం ఉదయం భట్టిప్రోలు మండలం సూరేపల్లి చేరుకున్న సీఎం... అక్కడ ఏర్పాటు చేసిన గ్రామసభకు హాజరయ్యారు. ప్రభుత్వ స్టాళ్లను సందర్శించారు. 'మీ భూమి – మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు ముఖ్యమంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అనగాని సత్య ప్రసాద్, పార్థసారథి, ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు తదితరులు పాల్గొన్నారు. అమరావతి గెజిట్ వచ్చాక సీఎం మొదటి పర్యటనగా బాపట్లకు వచ్చారని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలిపారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఒక్క ఛాన్స్ అంటూ జగన్ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని నాశనం చేశారని విమర్శించారు. ఇచ్చిన హామీలన్నింటినీ సీఎం చంద్రబాబు అమలు చేస్తున్నారని తెలిపారు. గతంలో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు వేమూరు నియోజకవర్గం అభివృద్ధి చెందిందని.. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆగిన అభివృద్ధి ఇప్పుడు మళ్లీ పట్టాలెక్కిందన్నారు. సీఎం ఆలోచనల మేరకు ఉద్యాన పంటలు పెంచడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. మూత పడిన జంపని షుగర్ ఫ్యాక్టరీ స్థానంలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు చేయాలని.. ఈ ప్రాంతంలోని కాలువలు ఆధునీకరించాలని సీఎంను ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు కోరారు. తాను లోక్‌సభ ప్యానెల్ స్పీకర్‌గా ఉన్నప్పుడు అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం పొందిందని బాపట్ల ఎంపీ టి.కృష్ణ ప్రసాద్ అన్నారు. అన్ని పార్టీలు అమరావతి జై అంటే ఒక్క పార్టీ మాత్రమే వ్యతిరేకించిందని తెలిపారు. వైసీపీ అమరావతి బిల్లును వ్యతిరేకిస్తూ సభ నుంచి బాయ్‌కాట్ చేసిందని విమర్శించారు. జగన్ వల్ల రాష్ట్ర అభివృద్ధి పాతికేళ్లు వెనక్కి వెళ్లిందన్నారు. చంద్రబాబు వల్లే మళ్లీ అమరావతి నిలబడిందని ఎంపీ తెలిపారు. జగన్ హయాంలో ల్యాండ్ టైటిల్ యాక్ట్ పేరుతో భూములు లాక్కున్నారని మండిపడ్డారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం 'మీ భూమి – మీ హక్కు' పేరిట రక్షణ కల్పించిందని ఎంపీ కృష్ణప్రసాద్ వెల్లడించారు.




## ప్రేమజంట ఆత్మహత్య

### ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి

**పల్నాడు,**

కొండవీడు కోటలో ఓ ప్రేమజంట ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తమ ప్రేమ వివాహాన్ని తల్లిదండ్రులు నిరాకరించడంతో తీవ్ర మనస్తాపం చెందిన ప్రేమజంట పురుగు మందు తాగి బలవన్మరణానికి పాల్పడింది. ఈ సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. యువతీ, యువకుడు ప్రేమించుకోగా.. వారి ప్రేమను పెద్దలు నిరాకరించారు. యువతికి తల్లిదండ్రులు వేరే వ్యక్తితో వివాహం జరిపించారు. దీంతో ఆమె తీవ్రంగా మనస్తాపానికి గురైంది. పెళ్లి అయిన తర్వాత కూడా ప్రేమించిన వ్యక్తిని మరిచిపోలేక... భర్తను వదిలేసి ప్రేమికుడి వద్దకు వచ్చేసిందా యువతి. ఇద్దరు కలిసి జీవించాలని అనుకున్నప్పటికీ పెద్దలు తమ వివాహాన్ని అంగీకరించరని భావించిన ప్రేమజంట కఠిన నిర్ణయం తీసుకుంది. ఈనెల 7న కొండవీడు కోటకు వచ్చిన వీరిద్దరు.. అక్కడే పురుగు మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించారు. వెంటనే గమనించిన స్థానికులు వారిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. అయితే ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇద్దరూ చనిపోయారు. వీరిద్దరూ గుంటూరుకు చెందిన వారుగా గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రేమ జంట మృతిపై వారి తల్లిదండ్రులకు సమాచారం అందించారు.

## పోలీసుల కిరాతక చర్యలకు ఓ హెచ్చరిక

### తమిళనాడు మధురై కోర్టు తీర్పుపై సర్వత్రా చర్చ

### పోలీసులపై పనిభారం తగ్గించాలని సూచనలు

**విజయవాడ,**

ఆరేళ్ళ క్రితం తమిళనాడులో జరిగిన 'లాకప్ డెత్' కేసులో ట్రయల్ కోర్టు విచారణ ముగిసి తొమ్మిది మంది పోలీసులను ముద్దాయిలుగా ఖరారు చేస్తూ వారందరికీ మరణ శిక్ష విధించడం సంచలనం కలిగించింది. ఈ తీర్పుపై ఇప్పుడు సర్వత్రా చర్చ సాగుతోంది. పోలీసుల అతిపై కోర్టు సరైన తీర్పు ఇచ్చిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అలాగే స్టేషన్‌లో టార్చర్ పెట్టే వారికి ఈ కేసు ఓ హెచ్చరికగా సూచిస్తున్నారు. ఇక వివరాల్లోకి వెళితే...కరోనా సమయంలో సదరు లాక్‌డౌన్ నిబంధనల్ని అతిక్రమించారన్న కారణంతో చిరు వ్యాపారులైన తండ్రీకొడుకులను అరెస్ట్ చేశారు. వారిని ఆ రాత్రంతా చిత్రహింసలకు గురిచేయగా ప్రాణాలు కోల్పోయారు. కస్టడీ లోకి తీసుకున్న ఆరోగ్యవంతులైన ఇద్దరు పౌరులు ఒక్క రోజులోనే అనారోగ్యంతో మరణించడానికి పోలీసులు పెట్టిన చిత్రవధ ఏకైక కారణం అన్నది తేలిపోయింది. ఆ దుర్మార్గపు చర్య ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత, ఆందోళన నింపగా మద్రాస్ హైకోర్టు సుమోటోగా కేసుని స్వీకరించి?సిబిఐ దర్యాప్తునకు ఆదేశించింది. ఫలితంగా పోలీసుల నేరం నిరూపణ అయ్యింది. బాధాకరమైన విషయమేమిటంటే ఆ మృతులిద్దరూ కరోనా లాక్‌డౌన్ నిబంధనల్ని కూడా అతిక్రమించలేదని. అది కూడా తప్పుడు బనాయింపు అని. ఆ సంఘటనకి బాధ్యులైన 9 మంది పోలీసు అధికారులకూ నేడు కోర్టు మరణ శిక్ష విధించడం సరైన తీర్పు. ఇంకా పైకోర్టులో అప్పీళ్లు, న్యాయ ప్రక్రియలు పూర్తయ్యి అంతిమ తీర్పు రావడం ఎలాఉన్నా ప్రస్తుతానికి బాధిత కుటుంబాలకు ఊరట. అధికారాన్ని అడ్డుపెట్టుకుని,చేయగూడని పనులు చేసే అధికారులకు ఇది ఒక హెచ్చరిక. ఇదే సమయంలో దేశం పోలీసు సంస్కరణల దిశగా ఆలోచించాలి. వారు ఎదుర్కొంటున్న విపరీత పని ఒత్తిడి సమస్య, సిబ్బంది లేమి, దర్యాప్తు, శాంతి భద్రతలను వేర్వేరుగా నిర్వహించే యంత్రాంగం లాంటివి తీర్చుతూనే, తప్పుడు పనులు చేసే అధికారుల్ని వెంటనే కఠినంగా శిక్షించే ఏర్పాట్లు ఉండాలని అంటున్నారు. సమాజానికి అప్పుడే శాంతిభద్రతలకు భరోసా ఉంటుందని భావిస్తున్నారు.

## అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

### తల్లీకూతుళ్ల హత్య కేసులో పురోగతి

### భర్తే వారిని స్విమ్మింగ్ పూల్‌లో తోసేసి హత్య

### ఆడపిల్లలు పుడుతున్నారని హత్యకు పన్నాగం

**వరంగల్,**

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన తల్లీకూతుళ్ల హత్య కేసు దర్యాప్తులో పోలీసులు పురోగతి సాధించారు. ఈ కేసులో భర్తతో పాటు పదిమంది నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరు డాక్టర్లు బాల్నె పూర్ణిమ, ఎస్.రవళి పరారీలో ఉన్నారు. ఐనవోలు మండలం పున్నేలులో ఈనెల 1న భార్య, ఇద్దరు కూతుళ్లను భర్త స్విమ్మింగ్ పూల్‌లో నెట్టేసి చంపేసిన ఘటన సంచలనం రేపింది. భార్యకు ఆడపిల్లలే పుడుతున్నారని భర్త అజారుద్దీన్ ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు.అప్పటికే భార్య ఫరహత్ గర్భవతి. ఫరహత్‌కు గతంలోనూ రెండు అబార్షన్లు చేయించాడు అజారుద్దీన్. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు.. తల్లీకూతళ్ల హత్యకు సహకరించిన కుటుంబ సభ్యులతో పాటు లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన సిబ్బంది, అబార్షన్లు చేసిన డాక్టర్లను నిందితులుగా తేల్చారు. కొడుకే పుట్టాలన్న కోరికతో నిందితుడు అజారుద్దీన్.. భార్య, ఇద్దరు కూతుళ్లను చంపేశాడని సీపీ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. అప్పటికే భార్యకు లింగ నిర్ధారణ పరీక్షలు చేయించి రెండు అబార్షన్లు చేయించాడని.. మరోసారి భార్య ఫరహత్ గర్భం దాల్చడంతో ఆమెకు మళ్లీ ఆడపిల్లే పుడుతుందన్న భయంతో చంపేసినట్లు వివరించారు.

## ఆటోలో యువకుడి మృతదేహం

### ఉరేసుకున్నట్లుగా రాడ్‌కు శవం

### తమ కొడుకును హత్య చేశారని కుటుంబీకుల ఆరోపణ

### అనుమానాస్పద మృతిగా పోలీసుల దర్యాప్తు

**సూర్యాపేట,**

సూర్యాపేట జిల్లా చివ్వెంల మండల పరిధిలో చోటుచేసుకున్న ఈ విషాద ఘటన స్థానికంగా కలకలం రేపింది. రత్నావత్ మణి భార్గవ్ అనే యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందడంపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఉదయం సమయంలో అటుగా వెళ్తున్న ప్రయాణికులు ఆటోలో ఒక వ్యక్తి ఉరి వేసుకుని ఉండటాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న సూర్యాపేట జిల్లా పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లాలోని చివ్వెంల మండలం ఎంజీనగర్ తండా శివారులో రోడ్డు పక్కన నిలిపి ఉంచిన ఆటోలో ఓ యువకుడు విగతజీవిగా కనిపించడం కలకలం రేపింది. మృతుడిని రత్నావత్ మణి భార్గవ్‌గా గుర్తించారు. మృతుడు ఆటోలో ఉన్న ఇనుప రాడ్డుకు వేళాడుతూ కనిపించాడు. ఈ ఘటనపై ప్రస్తుతం సోషల్ మీడియా, స్థానికుల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఇది ఆత్మహత్యా లేక ఎవరైనా చంపి ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేశారా? అనే కోణంలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మణి భార్గవ్‌కు ఎవరితోనైనా గొడవలు ఉన్నాయా? లేదా కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అన్నది ఇంకా తెలియాల్సి ఉంది. ఘటనా స్థలంలో వేలిముద్రలు, ఇతర ఆధారాలను సేకరించడానికి క్లూస్ టీమ్‌ను పోలీసులు రంగంలోకి దించినట్లు సమాచారం. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం నివేదిక వస్తేనే మరణానికి గల అసలు కారణాలు తెలుస్తాయని పోలీసులు తెలిపారు. మణి భార్గవ్ మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్న పోలీసులు, అతను చివరిగా ఎవరితో మాట్లాడారు?, ఎవరితోనైనా ఛాటింగ్ చేశారా? అనే కాల్ డేటా రికార్డులను కూడా పోలీసులు పరిశీలిస్తున్నారు. మణి భార్గవ్ మరణ వార్త విన్న అతని తండా, కుటుంబంలో విషాద ఛాయలు అలముకున్నాయి. తమ కొడుకుది ఆత్మహత్య కాదని, దీని వెనుక ఏదో కుట్ర ఉందని వారు ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## ద్వారకా తిరుమల నకిలీ టికెట్ల స్కాం వ్యవహారం

### ఏఈవో రమణరాజు కుమారుడు

### రాజు ప్రధాని నిందితుడు

### ఏడుగురు నిందితులను

### అరెస్ట్ చేసిన పోలీసులు

**ఏలూరు,**

ద్వారకా తిరుమల నకిలీ టికెట్ల స్కాం వ్యవహారంలో ఏడుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ శ్రవణ్ కుమార్ వెల్లడించారు. ప్రధాన నిందితుడు రాజుతోపాటు మరో ఆరుగురు దేవస్థానం ఉద్యోగులను అరెస్ట్ చేశామని చెప్పారు. గురువారం ఏలూరులో డీఎస్పీ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ.. నిందితుల వద్ద నుంచి నకిలీ టికెట్ల ప్రింటింగ్‌కు ఉపయోగించిన ల్యాప్‌ట్యాప్, ప్రింటర్, ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ ఏడాది మార్చి రెండో వారంలో ఏలూరు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమలలో కొలువుదీరిన శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో నకిలీ దర్శనం టికెట్ల విక్రయం బహిర్గతమైంది. ఆలయంలో స్కానింగ్ పాయింట్ వద్ద కొన్ని దర్శనం టికెట్లు స్కాన్ కాకపోవడంతో ఈ వ్యవహారం బట్టబయలు అయింది. ఈ వ్యవహారంలో దేవస్థానం ఏఈవో రమణరాజు కుమారుడు రాజు ప్రధాని నిందితుడు కావడం సర్వత్రా చర్చనీయాంశమైంది. దేవాలయంలో భక్తుల రద్దీ నేపథ్యంలో సిబ్బంది తగు జాగ్రత్తలు పాటిస్తుంటారు. భక్తులు.. కౌంటర్‌లో టికెట్లు కొనుగోలు చేసి దేవాలయంలో ప్రవేశించి.. స్కానింగ్ పాయింట్ వద్ద భద్రతా సిబ్బందికి వాటిని ఇస్తారు. వారు ఈ టికెట్లను స్కాన్ చేసి భక్తులను దేవాలయంలోకి అనుమతిస్తారు. ఆలయంలో ఏఈవో కుమారుడు రాజు దేవాలయంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా పని చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రూ.200 టికెట్లను అతడు టికెట్ కౌంటర్‌లో విక్రయించాడు. అవి ఆలయంలో స్కానింగ్ పాయింట్ల వద్ద స్కాన్ చేస్తే.. టికెట్లు స్కాన్ కావడం లేదు. దీంతో ఈ విషయాన్ని దేవస్థానం ఉన్నతాధికారుల దృష్టికి భద్రతా సిబ్బంది తీసుకెళ్లారు. వారు వెంటనే రంగంలోకి దిగి.. కౌంటర్‌లో జారీ చేసిన టికెట్లను పరిశీలించారు. అవి 61 టికెట్లు ఉన్నట్లుగా గుర్తించారు. ఈ టికెట్లు జారీ చేసిన రాజును దేవస్థానం అధికారులు ప్రశ్నించారు. అనంతరం ఈ వ్యవహారంపై పోలీసులకు దేవస్థానం ఉన్నతాధికారులు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దీంతో ఈ కేసులో మొత్తం ఏడుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు.

4
నల్లగొండ
ఆదివారం,
12 ఏప్రిల్ 2026

న్యూస్ వార్
వార్తా పత్రిక

# చౌటుప్పల్ ఎమ్మార్పీఎస్ అధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు

**న్యూస్ వార్ చౌటుప్పల్**


: భారతీయ సమాజంలో పాతుకుపోయిన సాంఘిక దురాచారాలపై జీవితాంతం అవిశ్రాంత యుద్ధం చేసిన గొప్ప సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి అన్నారు. నేడు జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ ముందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బోయలింగస్వామి మాట్లాడుతూ ఆనాడు సమాజంలో ఉన్న సతీసహాగమనం, బాల్యవివాహా వ్యవస్థ, కుల వ్యవస్థ లాంటి సామాజిక రుగ్మతలపై అవిశ్రాంత పోరాటం చేసిన గొప్ప విప్లవకారుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. అక్షరాన్ని ఆయుధంగా మార్చుకుని ఆధిపత్య బ్రాహ్మణవాదంపై, దానికి బానిసలు అవుతున్న వారిపై గులాంగిరి పేరుతో అక్షర యుద్ధం చేసిన గొప్ప మహానుభావుడు అని ఆయన అన్నారు. చదివే దళిత బహుజనుల మరియు స్త్రీల తలరాతలను మార్చుతుందని నమ్మి, దాన్ని ఆచరణలో పెట్టిన గొప్ప ఆచరణశీలి ఆయన అని అన్నారు. తన జీవిత సహచరి సావిత్రిబాయి పూలేకు చదువు నేర్పించి, ఆమెను భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా మలిచిన మహాత్ముడు ఆయన అని అన్నారు. బాలికల చదువు కోసం అనేక పాఠశాలలను ఏర్పాటు చేసి మహిళల అభ్యున్నతికి కృషి చేశాడన్నారు. నేడు దళిత బహుజన మరియు స్త్రీలు అనుభవిస్తున్న స్వేచ్ఛ, హక్కులు ఆ



మహనీయుల కృషి వల్లనే అనే విషయాన్ని ఆయన గుర్తు చేశాడు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ అంబేద్కర్ ట్రస్ట్ చైర్మన్ బోయ రామచంద్రం, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఊదరి వెంకటేష్ మహాజన్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చింతల సాయిలు, సామాజిక ఉద్యమకారుడు కట్టెలు లింగస్వామి, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు సుక్క అర్జున్, మాదిగ జర్నలిస్టు ఫోరం మండల అధ్యక్షులు ఆరుట్ల లింగస్వామి, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు ఎర్ర గౌతం, ఎమ్మార్పీఎస్ నాయకులు బద్రి గాలయ్య, బర్రె రాజు పెరియార్, ముత్యాల గణేష్, బోయ అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు







ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు డాక్టర్ హెడ్గేవార్ పూర్వీకుల స్వగ్రామమైన తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ జిల్లా కందకుర్తి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కేశవ స్ఫూర్తి మందిర్ భవనానికి నేడు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) సర్‌సంఘ్‌చాలక్ డాక్టర్ మోహన్ భాగవత్ నేడు ప్రారంభోత్సవం చేశారు.

**న్యూస్ వార్ నిజాంబాద్ :**

## మహాత్మ పూలే జయంతి ఘనంగా

సమాజ సంస్కరణలకు దిక్సూచి అయిన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం ఘనంగా నివాళులర్పించారు. జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ పూలమాల వేసి మహనీయుడి చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని పూలే సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... భారతదేశంలో సామాజిక సమానత్వానికి పునాది వేసిన మహానుభావుడు మహాత్మ పూలే అని కొనియాడారు. కుల వివక్ష, అసమానతల నిర్మూలన కోసం జీవితాంతం పోరాడి, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని పేర్కొన్నారు. మహిళా సాధికారతకు పూలే చేసిన సేవలు అపారమని తెలిపారు. మహిళలకు విద్య అందని కాలంలోనే, మహిళా విద్యకు శ్రీకారం చుట్టి, తన సతీమణి సావిత్రిబాయి పూలేతో కలిసి బాలికల కోసం తొలి పాఠశాల స్థాపించడం ద్వారా చరిత్ర సృష్టించారని గుర్తుచేశారు. బాల్యవివాహాలు, స్త్రీలపై అన్యాయం, అణచివేతలకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం నేటికీ ఆదర్శప్రాయమని అన్నారు. మహిళా విద్య, సమానత్వం, స్వాభిమానం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. ప్రజాసేవలో నిమగ్నమైన పోలీసు శాఖ, మహాత్మ పూలే ఆశయాలకు అనుగుణంగా న్యాయం, సమానత్వ పరిరక్షణలో కట్టుబడి పనిచేయాలని ఎస్పీ సిబ్బందికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్‌బీ రత్నం, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణా రెడ్డి, ఆర్ఐ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు సూచించిన విధంగా మందులు విక్రయించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

వివిధ వ్యాధుల నియంత్రణకు వైద్యులు సూచించిన విధంగా మాత్రమే మందుల దుకాణాల నిర్వాహకులు మందులు విక్రయించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీని డ్రగ్స్ ఇన్స్పెక్టర్ చందన, ఈగల్ ఫోర్స్ సిఐ రవికుమార్, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు చంద్రశేఖర్, సుధాకర్ లతో కలిసి జెండా ఊపి ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, మందుల దుకాణాల నిర్వాహకులు, వైద్యులు సూచించిన ప్రిస్క్రిప్షన్ ప్రకారం మాత్రమే ప్రజలకు మందులను విక్రయించాలని తెలిపారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని, నిష్ణాతులైన వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉన్నారని తెలిపారు. ప్రజలు సొంత ఆలోచన ప్రకారం మందులు, సిరప్ లు వినియోగించకూడదని, వైద్యులను సంప్రదించి వారి సూచన మేరకు మందులు వినియోగించాలని తెలిపారు. నార్కోటిక్, నిషేధిత డ్రగ్స్ విక్రయం, వినియోగంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, మందుల విక్రయంలో మందుల దుకాణాల నిర్వాహకులు సమిష్టిగా ఉండాలని, సరైన ప్రిస్క్రిప్షన్






లేకుండా ఎలాంటి మందులను విక్రయించకూడదని తెలిపారు. మందుల షాపుల నిర్వాహకులు సరైన అర్హత, అనుమతి తప్పనిసరిగా కలిగి ఉండాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో 7 పడకలతో ఏర్పాటు చేసిన డ్రగ్స్ డి – అడిక్షన్ సెంటర్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు వేదవ్యాస్, ఆర్ఎంఓ భీష్మ, వైద్యాధికారులతో కలిసి ప్రారంభించారు. మత్తు పదార్థాలకు అలవాటు పడిన వారిని సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు ఈ సెంటర్ ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలల విద్యార్థులకు మత్తు పదార్థాలు, మద్యం వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని, అధ్యాపకులు, తల్లితండ్రులు పిల్లల ప్రవర్తనలో కలిగే మార్పులపై పర్యవేక్షించాలని, ప్రవర్తన మారిన పిల్లలను డి అడిక్షన్ సెంటర్ కు తీసుకురావాలని తెలిపారు. ఈ సెంటర్ నిర్వహణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు కేటాయించడం జరుగుతుందని, స్వచ్ఛంద సంస్థలు డ్రగ్స్ నియంత్రణపై అధికారుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. మత్తు పదార్థాల రవాణా, విక్రయం అంశాలపై హెల్ప్ లైన్ నంబర్లు 14416, 1908 లలో సమాచారం అందించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థులతో తాము జీవితంలో ఎలాంటి మత్తు పదార్థాలు తీసుకోబోమని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ సునీల్ కుమార్, డాక్టర్ కిరణ్ కుమార్, నర్సింగ్ అధికారులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు -- ప్రజలకు సౌకర్యవంతమైన కొత్త విధానం: ఎస్పీ డి. జానకి, ఐపీఎస్

ప్రజలకు మరింత సౌలభ్యం కల్పించేందుకు తెలంగాణ పోలీసులు "ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు" విధానాన్ని అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ తెలిపారు. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో ఈ కొత్త విధానం ద్వారా బాధితులకు పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా సేవలు అందిస్తున్నామని చెప్పారు. ఈ విధానం ప్రకారం, బాధితులు ఫోన్ ద్వారా సమాచారం అందించిన వెంటనే పోలీసులు వారి నివాసానికి లేదా వారికి అనుకూలమైన ప్రదేశానికి వెళ్లి ఫిర్యాదును స్వీకరిస్తారు. ఫిర్యాదు రాయలేని పరిస్థితుల్లో బాధితుడి వాంగ్మూలాన్ని పోలీసులే నమోదు చేసి, తిరిగి చదివి వినిపించి సంతకం తీసుకుని అక్కడికక్కడే ఎఫ్ఐఆర్ నమోదు చేసి, ప్రతిని అందజేస్తారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు, బలహీన వర్గాల వారికి ఈ విధానం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎస్పీ తెలిపారు. లైంగిక నేరాలు, హత్యాయత్నం, గాయపరిచే ఘటనలు, దొంగతనం, దోపిడీ, చోరీ వంటి ఆస్తి సంబంధిత నేరాలు, పోక్సో కేసులు, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు, బాల్య వివాహ నిరోధక చట్టాలకు సంబంధించిన కేసుల్లో ఈ సదుపాయం అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. మహిళలు, పిల్లల కేసుల్లో మహిళా పోలీసు అధికారిని తప్పనిసరిగా పంపిస్తారని, అవసరమైతే ప్రత్యేక అధికారి లేదా ఉపాధ్యాయుల సమక్షంలో వాంగ్మూలం నమోదు చేస్తారని తెలిపారు. సంఘటన స్థలాన్ని రక్షిస్తూ సాక్ష్యాలను సేకరించే చర్యలు వెంటనే ప్రారంభిస్తారని చెప్పారు. ఈ విధానం ద్వారా ఫిర్యాదు నమోదు ప్రక్రియ వేగవంతమవుతుందని, ఆలస్యం తగ్గుతుందని, బాధితులకు పోలీస్ స్టేషన్‌కు వెళ్లే ఇబ్బంది తొలగుతుందని ఎస్పీ వివరించారు. ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకొని నేరాలను నిర్భయంగా ఫిర్యాదు చేయాలని, జిల్లా పోలీసులు ప్రజల భద్రతకు కట్టుబడి పనిచేస్తున్నారని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు.

# టిఎన్టియుసి ఆధ్వర్యంలో కార్మిక బాట

ఏరియాలోని శాంతిఖని లాంగ్ వాల్ మైన్ ప్రాజెక్టును కార్మిక బాట కార్యక్రమంలో భాగంగా శనివారం సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ (టిఎన్టియుసి) నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఠాకూర్ మణి రామ్ సింగ్ మాట్లాడుతూ, గనిలో అపారమైన బొగ్గు నిలువలు ఉన్నప్పటికి భూగర్భ పరిస్థితుల నేపథ్యంలో వేలకోట్ల రూపాయలు ఖర్చుచేసి సీఎంఆర్, బోల్టర్ మైనర్ లాంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం సైతం గనిలో పనిచేయకపోవడం కేవలం అధికారుల లోపం కారణంగా ఒక బొగ్గు పెళ్ల సైతం బయటికి రాని పరిస్థితి నెలకొందన్నారు. ఈ నేపాన్ని కార్మికుల పైన నెట్టివేసి, కార్మికులపై నిందారోపణలు చేసి, అధికారులు తమ లాలుచి విఫల ప్రయత్నాల నుండి బయటపడడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. గనిలో మ్యాన్ పవర్ తగ్గిస్తూ, కార్మికులను బదిలీలు చేస్తూ, క్రమంగా కాంట్రాక్టీకరణకు ప్రయత్నిస్తుందన్నారు. అనవసరమైన సాంకేతిక పరిజ్ఞానం పొందడం వల్ల, యాంత్రికరణతో శాంతిఖని గనికి వైభవాన్ని తీసుకువచ్చే అవకాశాలు ఉన్నప్పటికీ, యాజమాన్యానికి, అధికారులకు చిత్తశుద్ధి లోపించిందని విమర్శించారు. సింగరేణి యాజమాన్యం ఇప్పటికైనా శాంతిఖని గని పై ఖచ్చితమైన దృష్టి పెట్టి భూగర్భంలో ఉన్న వేలాది కోట్ల రూపాయల బొగ్గు నిల్వలు వెలికి తీయడానికి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు బొగ్గు నిల్వలు బయటికి తీయడానికి, అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడానికి, గని భవిష్యత్తు నిర్దేశించడానికి తమ చిత్తశుద్ధిని ప్రదర్శించాలన్నారు. గనిలో సీఎంఆర్, బోల్టర్ మైనర్ లాంటి అత్యధిక మిషనరీ తీసుకువచ్చిన ఎటువంటి ఉపయోగం లేదని, వేలాది కోట్ల రూపాయల కార్మిక కష్టార్జితాన్ని ఖర్చు చేసిన అధికారులపై విచారణ జరిపి, తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు గద్దెల నారాయణ, గడిపల్లి శంకర్, ఎస్ హరిబాబు, ఎస్ఎస్ పాండే, గైని తిరుపతి, బి కుమార్, ఎం గోపాల్, బి సత్యనారాయణ, మేకల నర్సింగ్ లు పాల్గొన్నారు.




Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,